క్లుప్తంగా

నిధులు మంజూరు చేయాలని వినతి


కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎంపీపీ

శివ్వంపేట(నర్సాపూర్): శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనానికి నిధులు మంజూరు చేయాలని బుధవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షాకు వినతిపత్రం అందజేశారు. మండలంలోని ముగ్ధుంపూర్ ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరింది. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం ఎంపీపీ కల్లూరి హరికృష్ణ మెదక్‌లో కలెక్టర్‌ని కలిసి విన్నవించారు. అందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు ఎంపీపీ చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ అశోక్ తదితరులు ఉన్నారు.

రామ భజన ప్రారంభం

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల పరిధిలోని బండపోతుగల్, ఫైజాబాద్ గ్రామాల్లోని హనుమాన్ ఆలయాల్లో బుధవారం హనుమాన్ భజన మండలి ఆధ్వర్యంలో 24 అఖండ రామ నామ భజన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బాల్‌రెడ్డి, విఠల్, విభీషన్, గోపాల్‌రావు, రవీందర్, కుమార్ నవీన్, విష్ణు పాల్గొన్నారు.

వైద్య సేవలు వినియోగించుకోవాలి

పెద్దశంకరంపేట(మెదక్): ప్రభుత్వ ఆస్పత్రిలో అందిస్తున్న వైద్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలని ఎంపీపీ శ్రీనివాస్ అన్నారు. బుధవారం పీహెచ్‌సీలో నిర్వహించిన ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. బీపీ, షుగర్, రక్త పరీక్షలు ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి వేదశ్రీ, వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేశ్, ఎంపీటీసీ వీణ సుభాష్‌గౌడ్, పున్నయ్య, పీహెచ్‌సీ సిబ్బంది శ్రీదేవి, సాయిలు, రామ్మోహన్, తదితరులున్నారు.

'ఆ పార్టీలో బీసీలకు ప్రాధాన్యతలేదు'

మెదక్: బీఆర్‌ఎస్‌లో బీసీలకు ఎలాంటి ప్రాధాన్యత దక్కడం లేదని అందుకే బీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేస్తునట్లు సీనియర్ నేత తీగల భూమలింగంగౌడ్ ఆ పార్టీకి రాజీనామా చేశారు. బుధవారం ఆయన మెదక్‌లోని టీఎస్ జీవో భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. చేగుంటకు చెందిన ఆయన 16 ఏళ్లుగా పార్టీకి సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. పార్టీలో సరైన గుర్తింపు లేకనే బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేశానని తెలిపారు. ఆయన వెంట గణేశ్, గోవింద్, చంద్రాగౌడ్, సంతోష్‌రెడ్డి, భూపాల్, భిక్షపతి ఉన్నారు.

పండుగలు ఘనంగా జరుపుకోవాలి

చేగుంట(తూప్రాన్): గ్రామీణ ప్రజలు పండుగలు ఘనంగా జరుపుకోవాలని దుబ్బాక ఎమ్మె ల్యే రఘునందన్‌రావు అన్నారు. చేగుంటలో మహంకాళి అమ్మవారి ఉత్సవాల్లో ఫలహారబండి ఊరేగింపునకు ముఖ్యఅతిథులుగా దు బ్బాక ఎమ్మెల్యే, మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి హాజరయ్యారు. సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు శ్రీనివాస్, ఎంపీపీ శ్రీనివాస్, నిర్వాహకులు, బీజేపీ, బీఆర్‌ఎస్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ముదిరాజ్ సంఘం అధ్యక్షుడుగా శివకుమార్

రేగోడ్(మెదక్): మండల కేంద్రం రేగోడ్‌లో మండల స్థాయి ముదిరాజ్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా వడ్డేపల్లి శివకుమార్‌ను బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా అంజయ్య, అవుటి గోపాల్, గోపులారం రవీందర్, ప్రధాన కార్యదర్శిగా సాయిలు, సహాయ కార్యదర్శిలుగా లక్ష్మీనారాయణ, నగేష్, విష్ణు, నారాయణ, ప్రచార కార్యదర్శిగా దోసపల్లి లక్ష్మణ్ తదితరులను ఎన్నుకున్నారు.

పత్తిలో యాజమాన్య పద్ధతులు పాటించాలి

అల్లాదుర్గం(మెదక్): పత్తి పంటలో యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడి సాధించవచ్చని మండల వ్యవసాయాధికారి రాజేశ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని గడిపెద్దాపూర్ గ్రామంలో పంటలు పరిశీలించారు. తామర, ఎర్రనల్లి పురుగుల ఉధృతి ఎక్కువగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఏఈఓ మహేశ్ పాల్గొన్నారు.


పత్తి పంట పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

అధికారులు రాని సమావేశమెందుకు?

చిలప్‌చెడ్ మండల సమావేశంలో సర్పంచ్‌ల ఆగ్రహం



మాట్లాడుతున్న ఎంపీపీ వినోదరెడ్డి

చిలప్‌చెడ్(నర్సాపూర్): మూడు నెలలకోసారి నిర్వహించే సర్వసభ్య సమావేశానికి మండల స్థాయి అధికారులు హాజరుకాకుండా, వారి అసిస్టెంట్లను పంపించడంపై మండల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ వినోదరెడ్డి అధ్యక్షతన, ఎంపీడీఓ శశిప్రభ సమక్షంలో సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు.

ఈ సదర్భంగా మండల ఇన్‌చార్జ్ విద్యాధికారి బుచ్చానాయక్ మాట్లాడుతూ.. మండలంలో 11 పాఠశాలలకు 9 పాఠశాలలో మనఊరు - మనబడి పనులు జరుగుతుండగా, అజ్జమర్రిలో పాఠశాల పూర్తిస్థాయిలో పనులు పూర్తయ్యాయన్నారు. నాలుగు నెలలుగా మన ఊరు - మనబడి నిధులు రావడం లేదన్నారు. విద్యార్థులకు వారంలో మూడు రోజులు గుడ్డు, మూడు రోజులు అంబలి అందిస్తున్నామన్నారు.

మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ.. యూరియా, పోటాష్ అందుబాటులో ఉందన్నారు. పామాయిల్ సాగుపై ఆసక్తి ఉన్న రైతులు ఏఈఓలను సంప్రదించాలన్నారు. విద్యుత్‌శాఖ ఏఈ రాంబాబు మాట్లాడుతూ.. మండలంలో చాలా వరకు విద్యుత్ సమస్యలు పరిష్కరించామన్నారు. మండలంలో విద్యుత్ సమస్యలుంటే వాటి పరిష్కారానికి దరఖాస్తు ఇవ్వాలన్నారు. తండాల్లో విద్యుత్ మీటర్లు లేకుండా విద్యుత్ వినియోగిస్తున్నారని, సంబంధిత సర్పంచ్‌లు తండావాసులకు విద్యుత్‌పై అవగాహన కల్పించాలన్నారు. కాగా గ్రామాల్లో విద్యుత్ సమస్యలు పరిష్కరించడంతో ఏఈ రాంబాబు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని సర్పంచ్‌లు అన్నారు. పీఆర్ఏఈ మధుబాబు మాట్లాడుతూ.. మండలంలో జరిగిన సీసీరోడ్లు, శీలాంపల్లి, అంతారం రోడ్డు పనులు గురించి తెలిపారు. వైస్ ఎంపీపీ విశ్వంభర మాట్లాడుతూ.. శీలాంపల్లి రోడ్డు కిలోమీటర్ వేయకుండా ఉండడంపై నీలదీశారు. జగ్గంపేట సర్పంచ్ మాంతప్ప మాట్లాడుతూ.. గ్రామాల్లో సక్రమంగా నీళ్ల రాకపోవడంపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఇన్‌చార్జ్ ఎంపీఓ శ్రీనివాస్‌శర్మ మాట్లాడుతూ.. గ్రామాల్లో పరిశుభ్రత బాగానే ఉందన్నారు. దీంతో చిట్కుల్ ఎంపీటీసీ మాట్లాడుతూ.. గ్రామాల్లో దోమల నివారణకు సరైన చర్యలు చేపట్టడంలేదని, చండూర్, చిట్కుల్ గ్రామాల్లో బడికి వెళ్లే విద్యార్థులపై కుక్కలు దాడి చేసి గాయపరిచినా.. పట్టించుకున్న వారు లేరన్నారు. ఎంపీడీఓ శశిప్రభ మాట్లాడుతూ.. ఇప్పటివరకు మండలంలో 13 వందల గృహ లక్ష్మి దరఖాస్తులు వచ్చాయన్నారు. చెరువుల శిఖాల్లో జరుగుతున్న కబ్జాలు, అలుగుల పారకం, తదితర విషయాలపై సర్పంచ్‌లకు ఎలాంటి అధికారాలు ఉండవని సర్పంచ్‌లు అన్నారు. ఎంపీపీ మాట్లాడుతూ.. అధికారులు తప్పనిసరిగా తమ విధులు నిర్వర్తించాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ కిషన్, ఏఈ ఆన్వేష్‌రెడ్డి, ఏపీఎం ప్రేమలత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సంతోషిమాత, మండల సర్పంచ్‌లు ఫోరం అధ్యక్షురాలు లక్ష్మీరెడ్డి, ఆయా శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు అండగా ఉంటాం


టీచర్లు, ఆయాలకు సంఘీభావం తెలుపుతున్న రాజిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు

నర్సాపూర్: అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలకు తాము అండగా ఉంటామని తెలంగాణ పీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి చెప్పారు. మూడు రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలకు ఆయన బుధవారం సంఘీభావం తెలిపి సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, తమ ప్రభుత్వం రాగానే అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. అంగన్‌వాడీ టీచర్లతో అనేక శాఖలకు చెందిన పనులు చేస్తూ వారికి కనీస వేతనాలు ఇవ్వకపోవడం బీఆర్‌ఎస్ ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనమని ఆరోపించారు.

బీజేపీ నాయకుల సంఘీభావం

అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు చేస్తున్న నిరవధిక సమ్మె శిబిరానికి వచ్చి బీజేపీ నాయకులు మల్లేశ్‌గౌడ్, రఘువీరారెడ్డి తదితరులు వారికి సంఘీభావం తెలిపారు.

ర్యాలీ రాస్తారోకో

మూడు రోజులుగా చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు బుధవారం సమ్మె శిబిరం నుంచి ర్యాలీగా చౌరస్తాకు చేరుకొని రాస్తారోకో చేశారు. ర్యాలీలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏ.మల్లేశం, నాగరాజు, అంగన్‌వాడీ ఉద్యోగుల సంఘం నాయకులు అన్నపూర్ణ, విజయ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

తెరుచుకున్న అంగన్‌వాడీ కేంద్రాలు


నర్సాపూర్‌లోని అంగన్‌వాడీ కేంద్రం తెరిచి విధుల్లో నిరీక్షిస్తున్న అటెండర్ నర్సింహులు


నిజాంపేటలో అంగన్‌వాడీ సెంటర్ల తాళాలు పగులగొట్టి వీఓఏలకు అప్పగిస్తున్న దృశ్యం

నర్సాపూర్: అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు నిరవధిక సమ్మెలో ఉండగా ఐసీడీఎస్ అధికారులు అంగన్‌వాడీ కేంద్రాలను బుధవారం తెలిపించారు. అంగన్‌వాడీ టీచర్ల నుంచి తాళం చెవులు మున్సిపల్ కమిషనర్ తీసుకొని ఐసీడీఎస్ అధికారులకు అప్పగించగా, ఆ శాఖ అధికారులు తమ కార్యాలయ సిబ్బందితో పాటు పలువురు పంచాయతీ సిబ్బందితో అంగన్‌వాడీ సెంటర్లను తెరిచారు. సెంటర్లు తెరిచిన విషయాన్ని ఐసీడీఎస్ మండల సూపర్ వైజర్ సరళకుమారిని వివరణ కోరగా.. తమ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తమ పరిధిలోని సెంటర్లను తెరిపించామని చెప్పారు.

నిజాంపేట(మెదక్): మండల వ్యాప్తంగా అంగన్‌వాడీ టీచర్లు సమ్మె చేస్తున్న నేపథ్యంలో అంగన్‌వాడీ సెంటర్లకు తాళాలు వేసి ఉండడంతో బుధవారం సీడీపీఓ స్వరూప ఆధ్వర్యంలో అంగన్వాడి సెంటర్లను ప్రారంభించారు.

చిలప్‌చెడ్(నర్సాపూర్): అంగన్‌వాడీ టీచర్ల సమ్మె కొనసాగుతున్నా.. అధికారుల సమక్షంలో బుధవారం మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాలు తెరుచుకున్నాయి. ఈ సందర్భంగా ఎంపీడీఓ శశిప్రభ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సంతోషిమాత మాట్లాడుతూ.. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అంగన్‌వాడీ టీచర్లు సమ్మెలో ఉండి, కేంద్రాలకు తాళాలు వేసినా.. తాళాలు పగులగొట్టి కేంద్రాలు తెరవడంతో పాటు, అంగన్‌వాడీ బాధ్యతలు పంచాయతీ కార్యదర్శికి అప్పగించామన్నారు. మండలంలో 28 కేంద్రాలు ఉండగా, 9 మినీ అంగన్‌వాడీ కేంద్రాలు తెరిచే ఉన్నాయన్నారు.

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని 15 అంగన్‌వాడీలకు వేసిన తాళాలు అంగన్‌వాడీ కేంద్రాలను కలెక్టర్ రాజర్షిషా ఆదేశాల మేరకు ఐసీడీఎస్ సూపర్ వైజర్ సక్కుబాయి, ప్రజాప్రతినిధులతో కలిసి తీయించారు. అనంతరం విద్యార్థులకు వీవోఏలతో కలిసి గర్భిణీలకు, చిన్నారులకు పౌష్టికాహారం అందించారు.

పోలీస్ స్టేషన్‌ల్లో అంగ్‌వాడీల ఫిర్యాదు

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండలంలోని పలు గ్రామాల అంగన్‌వాడీ టీచర్లు బుధవారం తమ కేంద్రాల తాళాలు పగులగొట్టి ఉన్నాయని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో ఆయా కేంద్రాల అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

రంగంపేట చేనేతకు చేయూతనివ్వాలి


సమావేశమైన చేనేత కార్మికులు

కౌల్చారం(నర్సాపూర్): చేనేత రంగంలో ఓ వెలుగు వెలిగిన మండలంలోని రంగంపేట చేనేత రంగానికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో చేయూతనిచ్చి ఆదుకోవాలని ఇక్కడి కార్మికులు కోరుతున్నారు. బుధవారం సంగం పాలకమండలి ఆధ్వర్యంలో సమావేశమైన చేనేత కార్మికులు చేనేత రంగంలో తాము ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. సంఘంలో అన్ని సౌకర్యాలు ఉన్న, దుస్తులు నేసేందుకు అవసరమైన నూలు, తదితర ముడి సరుకును అందించడంతో పాటు, మార్కెట్ సౌకర్యం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం ద్వారా ఇతర జిల్లాలో చేనేత రంగానికి అందిస్తున్నటువంటి ప్రత్యేక ప్యాకేజీలు, రుణాలు, చేనేత మిత్ర, సంఘం సభ్యులకు పావలా వడ్డీ రుణాలు అందించి ఇక్కడి కార్మికులకు జీవనోపాధి కల్పించాలన్నారు. ఈ సమావేశంలో సంఘం కార్యదర్శి హరిదాస్, కోశాధికారి నారాయణ, కార్మికులు పద్మ నాగరాజు, సుభాశ్, సత్యనారాయణ, లక్ష్మీనారాయణ, గోవర్ధన్, గంగారాం, శేఖర్, ఆంజనేయులు, యాదగిరి, సుధాకర్, రాజు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ సిబ్బందిని పర్మినెంట్ చేయండి


ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం గేటుకు వినతిపత్రం అందిస్తున్న మున్సిపల్ కార్మికులు

నర్సాపూర్: మున్సిపాలిటీలో పనిచేసే సిబ్బందిని పర్మినెంట్ చేయాలన్న డిమాండ్‌తో ర్యాలీ తీసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం గేటుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ.. సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, గతంలో సీఎం కేసీఆర్ హరితహారం, వాటర్ వర్క్స్ సిబ్బందికి ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. మున్సిపల్ సిబ్బంది డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి ఇవ్వాలని నిర్ణయించుకున్నామన్నారు. కానీ ఆయన అందుబాటులో లేనందున ఆయన క్యాంపు కార్యాలయం గేటులో పెట్టామని చెప్పారు. మున్సిపల్ కార్యాలయం నుంచి చేపట్టిన ర్యాలీలో నాగరాజుతో పాటు మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

అవయవదానంపై అవగాహన ఉండాలి


శివ్వంపేట పీహెచ్‌సీలో ప్రతిజ్ఞ చేస్తున్న సిబ్బంది

శివ్వంపేట(నర్సాపూర్): అందరూ అవయవదానంపై అవగాహన ఉండాలని ఎంపీపీ హరికృష్ణ అన్నారు. బుధవారం శివ్వంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయుష్మాన్ భారత్ పోర్టల్ ఆవిష్కరించారు. గోమారం గ్రామంలో సర్పంచ్ లావణ్య పల్లె దవాఖానను ప్రారంభించారు. కార్యక్రమంలో వైద్యులు సాయిసౌమ్య, ప్రియాంక, సంధ్య, ప్రజాప్రతినిధులు, సిబ్బంది ఉన్నారు.

కౌల్చారం(నర్సాపూర్): భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము బుధవారం లాంఛనంగా ప్రారంభించిన ఆయుష్మాన్ భారత్‌ను మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంపీపీ మంజుల వైద్య సిబ్బందితో కలిసి కార్యక్రమాన్ని తిలకించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ డాక్టర్ రమేశ్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

టేక్మాల్(మెదక్): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భవ కార్యక్రమంలో భాగంగా బుధవారం టేక్మాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ కృతిక ఆధ్వర్యంలో అవయవదానాలపై ప్రతిజ్ఞ నిర్వహించారు. ఇందులో జెడ్పీటీసీ సర్పని సరోజమల్లేశం, ఎంపీపీ స్వప్నరవి, సర్పంచ్ సుప్రజాభాస్కర్, ఐసీడీఎస్ సూపర్ వైజర్ భారతి, హెచ్‌ఈఓ సుగుణాకర్, పీహెచ్‌ఎస్ వసంత, ఎంపీహెచ్‌ఎఫ్ శశికళ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శరవేగంగా అభివృద్ధి పనులు


పనులను పర్యవేక్షిస్తున్న మున్సిపల్ పాలక వర్గం సభ్యులు

తూప్రాన్: మున్సిపల్ పరిధిలోని 16 వార్డుల్లో శరవేగంగా కొనసాగుతున్న అభివృద్ధి పనులను మున్సిపల్ చైర్మన్ రవీందర్‌గౌడ్, వైస్ చైర్మన్ శ్రీనివాస్‌తో పాటు పాలక వర్గం సభ్యులు పర్యవేక్షించారు. వార్డుల్లో సీసీ రోడ్లు, వినాయక నగర్ రోడ్డు విస్తరణ అనంతరం సీసీ రోడ్డు పనులు, పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్ మోహన్, మున్సిపల్ పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించాలి

అల్లాదుర్గం(మెదక్): ప్రతీ గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు సహకరించాలని అల్లాదుర్గం సీఐ జార్జ్ చెప్పారు. బుధవారం మండల పరిధిలోని నడిమితండాలో కమ్యూనిటీ కనెక్టివిటీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని ప్రతీ ఇంటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో సీసీ కెమెరాలు ఉంటే నేరస్తులను సులువుగా పట్టుకోవచ్చాన్నారు. ఒక్క సీసీ కెమెరా 50 మంది పోలీసులతో సమానమన్నారు. గ్రామాల్లో నివసిస్తున్న తీవ్ర వాదులను, నేరస్తులను పట్టుకుంటామని ఆయన తెలిపారు. గ్రామాల్లో పగలు సామగ్రి అమ్మకాలతో తిరిగే ఇతర ప్రాంత వ్యక్తులపై నిఘా పెట్టాలన్నారు. కార్యక్రమంలో అల్లాదుర్గం ఎస్ఐ ప్రవీణ్‌రెడ్డి, పెద్ద శంకరంపేట ఎస్ఐ బాల్‌రాజ్, సర్పంచ్ రంజీత్‌నాయక్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బంద్‌కు సహకరించొద్దు

మెదక్ మున్సిపాలిటీ: కాంగ్రెస్ పార్టీ గురువారం నిర్వహించ తలపెట్టిన మెదక్ బంద్‌ను పూర్తిగా తిరస్కరించాలని బీఆర్‌ఎస్ పార్టీ పట్టణాధ్యక్షుడు గంగాధర్, మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్ బుధవారం ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. సమావేశంలో కోఆప్షన్ సభ్యులు సయ్యద్, ఉమర్, మెదక్ వైస్ ఎంపీపీ మార్గం ఆంజనేయులు, బీఆర్‌ఎస్ నాయకులు లింగారెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత

పెద్దశంకరంపేట(మెదక్): బ్యాంకు సేవలు వినియోగించుకోవాలని ఏపీజీవీ బీ ఫీల్డ్ ఆఫీసర్ వినయ్ అన్నారు. బుధవారం మండలంలోని ఉతులూర్ గ్రామానికి చెందిన ఎస్. గోపాల్ ఇటీవల మరణించడంతో అతడి భార్య పుష్పకు ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా, ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ ద్వారా మంజూరైన రూ. 4లక్షల 45 వేల చెక్కును ఆయన అందజేశారు. కార్యక్రమంలో క్యాషియర్‌లు దేవిసింగ్, హరీశ్, బ్యాంక్ మిత్ర నవీన్‌కుమార్, సిబ్బంది బాలరాజు ఉన్నారు.

అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

పెద్దశంకరంపేట(మెదక్): అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని జిల్లా అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు. బుధవారం పెద్దశంకరంపేటలోని డబుల్ బెడ్రూం ఇళ్లు, రాఘవని తండాలో డబుల్ బెడ్రూమ్ ఇళ్లతో పాటు టెంకటి గ్రామానికి నూతనంగా నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్, జెడ్పీటీసీలు విజయరామరాజు, నర్సింహరెడ్డి, ఎంపీటీసీ వీణ సుభాశ్‌గౌడ్, నాయకులు నారాయణ, మాజీ సర్పంచ్ రాములు, డీఈ శ్రీనివాస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

దళితబంధు సమావేశంలో ఘర్షణ


కుకునూర్‌లో ధర్నా చేస్తున్న దళితులు

వెల్దుర్తి(తూప్రాన్): మండలంలోని కుకునూర్ గ్రామంలో దళితబంధు లబ్ధిదారుల ఎంపికకు ఏర్పాటు చేసిన సమావేశం ఇరువర్గాల మధ్య ఘర్షణకు దారితీసింది. దశాబ్దాల తరబడి కులవృత్తిని నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న వారినే అర్హులుగా ఎంపికచేయాలంటూ దళితులు కోరగా, అక్కడే ఉన్న బుడగజంగాలు వారు అభ్యంతరం తెలిపారు. తాము కూడా దళితులమేనని తమను కూడా ఎంపికచేయాలంటూ పట్టుబట్టారు. దీంతో ఇరువర్గాల మధ్య మాటామాటా పెరిగి దాడి చేసుకునేవరకు వెళ్లింది. సంచారజీవనం గడిపే బుడగజంగాలు ఎస్సీలు కారని, ఈ విషయమై గతంలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోగా దళితుల జాబితాలో ఎలా చేరుస్తారంటూ అధికారులను నిలదీశారు. దళితబంధు పథకాన్ని అసలైన దళితులకే అందజేయాలని కోరుతూ వెల్దుర్తి తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టి తహసీల్దార్ తులసీరాంకు వినతిపత్రం అందజేశారు.

ఎంపీడీఓ కార్యాలయం ముట్టడి


చిన్నశంకరంపేట ఎంపీడీఓ కార్యాలయం ఎదుట బీజేపీ నాయకుల ధర్నా

చిన్నశంకరంపేట(మెదక్): అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయం ముట్టడించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయం వద్దకు చేరుకున్న బీజేపీ నాయకులు, కార్యకర్తలు కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. బీసీ, ఎస్సీలకు అర్హులకు పథకాలు అందించకుండా దుర్వినియోగం చేస్తున్నారని బీజేపీ నాయకులు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నందు జనార్దన్‌రెడ్డి, జిల్లా నాయకులు నల్లాల విజయ్, సుధాకర్‌రెడ్డి, బీజేపీ మండలాధ్యక్షుడు రాజు, దశరథం, నరేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

సంక్షేమ పథకాల్లో కమీషన్లు వసూలు

అల్లాదుర్గం(మెదక్): ప్రజాసమస్యలు పరిష్కరించకుండా ఎంపీటీసీ భర్త, గ్రామ బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు కలిసి కల్యాణలక్ష్మి పథకంలో రూ.1,000 చొప్పున కమీషన్ వసూలు చేస్తున్నట్లు రెడ్డిపల్లి సర్పంచ్ నర్సమ్మ, కాంగ్రెస్ నాయకుడు సాయిరెడ్డిలు బుధవారం స్థానిక విలేకర్లతో ఆరోపించారు. ఎంపీటీసీ ఇతర ప్రాంతంలో ఉంటున్నారని, భర్త ఇక్కడ ఎంపీటీసీగా వ్యవహరిస్తూ ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొంటున్నారని మండిపడ్డారు. కల్యాణ లక్ష్మి మంజూరైతే రూ.1,000 ఇవ్వకుంటే చెక్కు ఇవ్వకుండా వేధించారని వారు చెప్పారు. గ్రామ బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి సహితం సంక్షేమ పథకాల్లో కమీషన్ వసూలు చేస్తున్నట్లు ఆరోపించారు. బీఆర్‌ఎస్ పార్టీ నేతలు అక్రమాలకు పాల్పడుతుంటే అధికారులు పట్టించుకోవడం లేదన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **నేడు హుండీ లెక్కింపు**

శివ్వంపేట(నర్సాపూర్): ఉమ్మడి జిల్లాలో ప్రసిద్ధి చెందిన చాకరిమెట్ల సహకార ఆంజనేయస్వామి హుండీ లెక్కింపు గురువారం నిర్వహిస్తున్నట్లు ఈఓ శ్రీనివాస్ తెలిపారు. 11 నెలలకు సంబంధించిన ఆలయ హుండీ ఆదాయం ఉదయం 11 గంటలకు భక్తుల సమక్షంలో లెక్కించడం జరుగుతుందని చెప్పారు.

◆ **కాశీవిశ్వేశ్వరాలయంలో లక్ష బిల్వార్చన**

టేక్మాల్(మెదక్): మండలంలోని దనూర కాశీ విశ్వేశ్వరాలయంలో ఆలయ అర్చకుడు అంజయ్య స్వామి ఆధ్వర్యంలో బుధవారం లక్షబిల్వార్చన నిర్వహించారు. ఇందులో సర్పంచ్ గౌతంరాజ్, గ్రామ పెద్దలు సత్యనారాయణ, నర్సింహరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, శంకరప్ప, గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

◆ **ఆర్థిక సాయం**

నిజాంపేట(మెదక్): మండలంలోని నస్కల్ గ్రామానికి చెందిన గుమ్ముల రాజు (29) ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న తన తోటి స్నేహితులు బాధిత కుటుంబానికి రూ.33 వేలను బుధవారం అందజేశారు.

◆ **బీఆర్‌ఎస్‌వి ప్రజావ్యతిరేక విధానాలు**

నర్సాపూర్: బీఆర్‌ఎస్ ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తుందని తెలంగాణ పీసీసీ ఉపాధ్యక్షుడు మెదక్ పార్లమెంట్ ఇన్‌చార్జ్ గాలి అనిల్‌కుమార్ చెప్పారు. ఆయన ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని కాగజ్‌మద్దూర్ గ్రామానికి చెందిన పలువురు బీఆర్‌ఎస్‌కు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో కాగజ్‌మద్దూర్ సర్పంచ్ శివకుమార్, పార్టీ నాయకులు మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

◆ **కాంగ్రెస్‌లోకి చేరికలు**

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలోని ఎల్లమ్మ ఆలయ ఆవరణలో బుధవారం టీపీసీసీ అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ ఆధ్వర్యంలో పలు గ్రామాల నుంచి ఇతర పార్టీలకు చెందిన కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మహిళలకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేస్తామని, రూ. 2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలోఎన్నికల మేనేజ్మెంట్ కమిటీ మెంబర్ సుప్రభాత్‌రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేశ్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు స్వామి, అశోక్, నవీన్ చౌదరి, మాసుల సిద్ధరాములు, అల్లాడి వెంకటేశ్, జాకీర్, సల్మాన్, సంతప్ప, గోవర్ధన్, నాగేందర్, మల్లేశం, లక్ష్మి, మంగ్యానాయక్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

◆ **బీఎస్పీ మండలాధ్యక్షుడిగా సిద్దు**

టేక్మాల్(మెదక్): బీఎస్పీ మండలాధ్యక్షుడిగా మండలంలోని కాద్లూర్ గ్రామానికి చెందిన బక్క సిద్దు ఏకగ్రీవంగా రెండోసారి ఎన్నికయినట్లు తెలిపారు. బీఎస్పీ అందోల్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ డా.ముప్పారం ప్రకాశ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేసి పత్రం అందించినట్లు తెలిపారు. ఉపాధ్యక్షుడిగా నగేశ్, ప్రధాన కార్యదర్శిగా ఎల్లంపల్లి శ్రీనివాస్ ముదిరాజ్, కార్యదర్శి అనిల్ కుమార్, కోశాధికారి శేఖర్, బీవీఎఫ్ కన్వీనర్‌గా మోహన్, కార్యవర్గ సభ్యులుగా సురేందర్‌గౌడ్, సుమన్ రాథోడ్, తుడుం భూమేషులతో పాటు 30 మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఎస్పీ అందోల్ అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడు కుమార్‌గౌడ్, వట్టిపల్లి మండలాధ్యక్షుడు కిరణ్ కుమార్, అందోల్ మండలాధ్యక్షుడు దుర్గేశ్, చౌటకూర్ మండల నాయకులు పాల్గొన్నారు.

◆ **కౌడిపల్లి ఎస్టీ ఆశ్రమ పాఠశాల వార్డెన్ సస్పెన్షన్**

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రం కౌడిపల్లి ఎస్టీ హాస్టల్ ఆశ్రమ పాఠశాల వార్డెన్ యాదయ్యను కలెక్టర్ రాజర్షిషా సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని డీటీడీఓ విజయలక్ష్మి బుధవారం తెలిపారు. ఎస్టీ హాస్టల్, ఆశ్రమ పాఠశాల వార్డెన్ సస్పెండ్ కావడంతో రామాయంపేట వార్డెన్ శేఖర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించినట్లు డీటీడీఓ తెలిపారు.

◆ **నూతన ఎంపీడీఓగా జగదీశ్వర్ చారి**

నిజాంపేట(మెదక్): మండలానికి చెందిన నూతన ఎంపీడీఓగా జగదీశ్వర్‌చారి నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం బాధ్యతలు స్వీకరించారు.

◆ **సామాజిక తనిఖీపై అవగాహన**

కౌల్చారం(నర్సాపూర్): ఉపాధి హామీ పథకం కింద మండలంలో 2021 జూలై నుంచి 2023 మార్చ్ వరకు చేపట్టిన పనులపై 13వ విడత సామాజిక తనిఖీపై బుధవారం ఎంపీడీఓ గణేశ్ రెడ్డి అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో ఏపీఓ మహిపాల్ రెడ్డి, సీఆర్పీ శ్రీకాంత్, ఉపాధి హామీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.